




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,
జనవరి 22, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఫోన్ ట్యాపింగ్ డ్రామా

- కవిత ఘాటు వ్యాఖ్యలు
- గుంపు మేస్త్రీగుంటనక్క కలిసే ఉన్నారు
- ఫోన్ ట్యాపింగ్ పేరుతో రాజకీయ డ్రామా
- విచారణపై నమ్మకం లేదన్న కవిత
- బలహీన వర్గాలకు రాజకీయ అధికారం అవసరం
- బీసీలకు తగిన వాటా ఇవ్వలేదన్న ఆరోపణ
- తెలంగాణ గౌరవంపై కీలక డిమాండ్లు

2లో

## మాజీ మంత్రి జోగి రమేశ్ కు బెయిల్..

- ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేశ్ కు బెయిల్
- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఇంకా లభించని ఊరట
- ప్రస్తుతం విజయవాడ జైల్లో రిమాండ్ లో ఉన్న మాజీ మంత్రి

2లో

### గ్రీన్‌లాండ్‌ను కాపాడే దమ్ము

## అమెరికాకే ఉంది

- డెన్మార్క్ వైఫల్యంపై విమర్శలు
- ఐరోపా దేశాల వైఖరిపై అసంతృప్తి
- నాటోలో ఏకాభిప్రాయం లేదన్న ట్రంప్
- వ్యూహాత్మకంగా కీలకమైన గ్రీన్‌లాండ్

2లో






## కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాల రద్దే: కేటీఆర్

- మున్సిపల్ ఎన్నికల్లో హస్తం పార్టీని ఓడించాలని పిలుపు..
- జిల్లాల ఎత్తివేతపై హెచ్చరిక
- కాంగ్రెస్ హామీల మోసాలే ప్రధాన ప్రచార అంశం..
- మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు మెజారిటీపై ధీమా
- దావోస్ ఒప్పందాలపై సీఎం తీరుపై ప్రశ్నలు..
- తెలంగాణభవన్‌లో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్

హైదరాబాద్, జనవరి 22: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే జిల్లాలను ఎత్తివేయడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీని ఓడించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తెలంగాణభవన్‌లో మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 40 శాతం సర్పంచ్ సీట్లు గెలుచుకుందని కేటీఆర్ గుర్తుచేశారు. అదే ధోరణిలో మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ సీట్లు తమ పార్టీనే గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అధినేత కేసీఆర్ లేదా తాను ప్రత్యేకంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు. స్థానిక నేతల ఆధ్వర్యంలోనే ప్రచారం కొనసాగుతుందని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ సాధించిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ హామీల మోసాలే మున్సిపల్ ఎన్నికల్లో తమ ప్రధాన అస్త్రమని పేర్కొన్నారు. దావోస్ పర్యటనపై కూడా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. గ్రీన్‌కో యాజమాన్యాన్ని 'ఈకో దోషులు'గా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు, అదే సంస్థతో సీఎం దావోస్‌లో చర్చలు జరపడంపై వివరణ

(మిగతా 2వ పేజీలో)

### దావోస్‌లో తెలంగాణకు

# పెట్టుబడుల వర్షం

- ప్రపంచ ఆర్థిక వేదికలో రెండో రోజు కీలక ఒప్పందాలు
- రాష్ట్రంలో పరిశ్రమలు, ఇంధనం, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులు
- సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఎంఓయూలు
- స్టీల్, విద్యుత్, బ్యూటీ-టెక్, ఏవియేషన్ రంగాల్లో విస్తరణ
- వేలాది ఉద్యోగాలకు అవకాశం.. తెలంగాణ రైజింగ్ వ్యూహానికి బలమైన మద్దతు

హైదరాబాద్, జనవరి 22 : దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వం రెండో రోజు భారీ విజయాన్ని సాధించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం వివిధ అంతర్జాతీయ సంస్థలతో కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రానికి గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించింది. పరిశ్రమలు, విద్యుత్, సాంకేతిక రంగాల్లో విస్తరణకు దోహదపడే ఈ ఒప్పందాలతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కొత్త దిశలు తెరుచుకున్నాయి. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో ప్రపంచవ్యాప్తంగా పేరొందిన రష్మి గ్రూప్ తెలంగాణలో భారీ స్థాయిలో స్టీల్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడనున్నాయి. తెలంగాణ రైజింగ్ బృందంతో జరిగిన చర్చల్లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, ముడిసరుకు సరఫరా,

(మిగతా 2వ పేజీలో)



### నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..


## ముగ్గురి సజీవ దహనం

- నంద్యాల జిల్లాలో టైరు పేలి లారీని ఢీకొన్న ప్రైవేటు బస్సు
- ప్రమాదంలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా ముగ్గురు సజీవ దహనం
- బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను కాపాడిన డీసీఎం డ్రైవర్
- సురక్షితంగా బయటపడ్డ 36 మంది ప్రయాణికులు.. పది మందికి గాయాలుధ

నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రైవేటు బస్సు టైరు పేలడంతో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో బస్సు, లారీ డ్రైవర్లతో సహా ముగ్గురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. అయితే, ఓ డీసీఎం డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో బస్సులోని 36 మంది ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు.

2లో






## మెటా గ్లోబల్ పాలసీ హెడ్ తో మంత్రి నారా లోకేశ్ భేటీ

- దావోస్‌లో మెటా ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ సమావేశం
- విశాఖలో డేటా సెంటర్ సామర్థ్యం పెంపుపై కీలక చర్చలు
- రియాలిటీ ల్యాబ్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రతిపాదన
- వాట్సాప్ ద్వారా పౌరసేవలను విస్తరించాలని నిర్ణయం
- విశాఖ ఏఐ సామర్థ్యాన్ని వాడుకోవడమే లక్ష్యమని వెల్లడి




2లో

## భారత్‌కు చేరుకున్న యూఏఈ అధ్యక్షుడు

- ఆత్మీయ స్వాగతం పలికిన మోదీ
- ప్రత్యేక ఆహ్వానంతో భారత్ పర్యటన
- కొత్త అధికార నివాసంలో ఆతిథ్యం
- ద్వైపాక్షిక అంశాలపై చర్చలు
- మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల వేళ పర్యటన
- భారత్‌యూఏఈ బంధానికి మరో బలం

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఆయనకు ఆత్మీయ స్వాగతం పలకడం విశేషంగా నిలిచింది. మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఈ పర్యటన జరగడం అంతర్జాతీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రధాని మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు సుమారు రెండు గంటల అధికార పర్యటనకు యూఏఈ

# దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడుల వర్షం



ప్రభుత్వ సహకారంపై అవగాహన కుదిరింది. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ లక్ష్యాల దిశగా తెలంగాణ మరో ముందడుగు వేసింది. స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ రాష్ట్రంలో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయడానికి ఆసక్తి చూపింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంతో పాటు నెట్–జీరో లక్ష్యాల సాధనకు దోహదం చేయనుంది. ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సంస్థ ప్రతినిధులతో సవివరంగా చర్చించారు. సౌందర్య రంగంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న లోరియల్ సంస్థ హైదరాబాద్‌లో తన తొలి గ్లోబల్ బ్యూటీ–టెక్ టెక్నాలజీ హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ కేంద్రం ద్వారా డిజిటల్, ఏఐ ఆధారిత సౌందర్య పరిష్కారాల అభివృద్ధికి తెలంగాణ కేంద్రబిందువుగా మారనుంది. స్థానిక ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం పేర్కొంది. విమానయాన రంగంలో పేరొందిన అమెరికన్ సంస్థ 'సర్గాడ్' తెలంగాణలో విమానాల నిర్వహణ, మరమ్మతులు, పునరుద్ధరణ కేంద్రం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. కొత్త విమానాశ్రయాల అభివృద్ధి ప్రణాళికల నేపథ్యంలో ఈ పెట్టుబడి రాష్ట్రానికి వ్యూహాత్మకంగా కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా అనుబంధ పరిశ్రమలకు కూడా ఊతం లభించనుంది. ఇదే సదస్సులో ప్రపంచవ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్ సంస్థ తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్లను విస్తరించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. అలాగే కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల అభివృద్ధిపై అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో ఉన్న ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని విస్తరించేందుకు పెట్టుబడులపై చర్చలు జరిగాయి. ఈ పెట్టుబడులన్నీ కలిసి తెలంగాణను పరిశ్రమలు, సాంకేతికత, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందంజలో నిలిపేలా చేయనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. దావోస్ సదస్సు కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని సంస్థలతో చర్చలు జరిపి అదనపు పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ రైజింగ్ బృందం ప్రయత్నాలు కొనసాగిస్తోంది.

# ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం: కవిత



గుంటనక్క కలిసి ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఈ విచారణతో తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని స్పష్టం చేశారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమనేత, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కవిత నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయితీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై ప్రశ్నలు తలెత్తకుండా ఉండేందుకే ఫోన్ ట్యాపింగ్ విచారణ పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో గుంపు మేస్త్రీ, గుంటనక్క ఇద్దరూ కలిసే పనిచేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఈ డ్రామా వెనుక ఉన్న అసలు ఉద్దేశమన్నారు. ప్రభుత్వమే పరిష్కరించాల్సిన అంశాలను పక్కనపెట్టి, వివాదాల ద్వారా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా రూపుదిద్దుకోలేదని కవిత తెలిపారు. ఈ కారణంగానే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా పోటీ చేయడం లేదన్నారు. అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళల్లో ఎవరైనా తమను సంప్రదిస్తే పూర్తి మద్దతు అందిస్తామని చెప్పారు. అవసరమైతే తాను, జాగృతి నాయకులు స్వయంగా ఎన్నికల ప్రచారం చేస్తారని వెల్లడించారు. సికింద్రాబాద్ జిల్లా అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై కూడా కవిత స్పందించారు. అధికారంలో ఉన్న పదేళ్లలో సికింద్రాబాద్ జిల్లా కావాలని అడిగిన వారిని అణిచివేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు జిల్లా ఏర్పాటు కోసం ఉద్యమిస్తామని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అలాగే ఒక జిల్లాకు పీవీ నరసింహారావు పేరు పెట్టాలని సూచించారు. బీసీ కులాలు, ఉపకులాలకు అన్యాయం జరగకుండా జాగృతి తరపున సమాచారం సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామని కవిత తెలిపారు. ఇది ప్రభుత్వ బాధ్యత అయినప్పటికీ, ప్రస్తుత పాలకులపై తనకు నమ్మకం లేదన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు వేగంగా సాగుతోందని, జాగృతి ఒకరోజు తప్పకుండా అధికారంలోకి వస్తుందని ఆమె పేర్కొన్నారు. సింగరేణి అంశంపై మాట్లాడుతూ.. సైట్ విజిటింగ్ సర్టిఫికేట్ విధానం ఎప్పటినుంచో ఉన్నదేనని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా మార్చి కొందరికే టెండర్లు కట్టబెడుతోందని ఆరోపించారు.

# భద్రత కోసమే గ్రీన్‌లాండ్ నియంత్రణ కోరుతున్నాం: ట్రంప్



భూభాగమని పేర్కొన్నారు. అమెరికా, చైనా, రష్యా మధ్య ఉండటమే దాని వ్యూహాత్మక ప్రాధాన్యతకు కారణమని, ఖనిజ సంపద కోసమే కాదు అని వివరించారు. డెన్మార్క్‌తో వెంటనే సంప్రదింపులు ప్రారంభించాలని ట్రంప్ సూచించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అమెరికా డెన్మార్క్‌ను రక్షించినా, ఆ దేశం కృతజ్ఞత చూపలేదని విమర్శించారు. ఐరోపా అభివృద్ధి చెందాలని తాను కోరుకుంటున్నానని, కానీ అది సరైన దిశలో సాగడం లేదన్నారు. ఆర్కిటిక్ ప్రాంతంలో తవ్వకాలు చేయడం సులభం కాదని, కొన్ని వందల అడుగుల లోతు వరకు మంచును తొలగించాల్సి ఉంటుందని ట్రంప్ తెలిపారు. భద్రత పరంగా గ్రీన్‌లాండ్ ఉత్తర అమెరికా భూభాగానికి అనుబంధమేనని వ్యాఖ్యానించారు. ప్రసంగాన్ని "చాలామంది మిత్రులకు, కొందరు శత్రువులకు అభివాదం" అంటూ ప్రారంభించారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు దశకు చేరుకున్నామని చెప్పారు. తన బదులు జో బైడెన్ లేదా కమలాహారిస్ అధ్యక్షులుగా కొనసాగి ఉంటే ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధం వచ్చి ఉండేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. చైనాలో ఎక్కడా గాలిమరలు కనిపించవని, ఐరోపాకు మాత్రం అవివేకంగా వాటిని అమ్మి చైనా లాభపడుతోందని విమర్శించారు. అన్ని దేశాలతో కలిసి పనిచేయాలన్నదే తన ఉద్దేశమని, ఏ దేశాన్ని నాశనం చేయాలన్న ఆలోచన తనకు లేదన్నారు. శ్వేతసౌధంలో మరోసారి మాట్లాడిన ట్రంప్.. తాను చేపట్టిన చర్యలపై దేవుడే గర్విస్తాడని వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్‌ల మధ్య అణుయుద్ధాన్ని తానే అడ్డుకున్నానని, దాంతో కోట్లాది మంది ప్రాణాలు కాపాడినట్లు చెప్పారు. పది నెలల్లో ఎనిమిది యుద్ధాలను ఆపానని పేర్కొన్నారు. నోబెల్ బహుమతి విషయంలో నార్వే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తనకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. నాటో కూటమిలోని దేశాలు అమెరికాతో న్యాయంగా వ్యవహరించడం లేదని ట్రంప్ విమర్శించారు. "నాటో కోసం నేను చేసినంత పని మరెవ్వరూ చేయలేదు. అవసరమైతే మేం వారికి అండగా నిలుస్తాం. కానీ మాకు అవసరం వచ్చినప్పుడు వారు నిలుస్తారా అనే సందేహం ఉంది" అని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ శాంతి భద్రతల విషయంలో ఐక్యరాజ్యసమితి ఘోరంగా విఫలమైందని ట్రంప్ ఆరోపించారు. గాజా యుద్ధాన్ని ముగించడానికి ప్రత్యేకమైన వ్యవస్థ అవసరమైందన్నారు. ఐరాస సామర్థ్యానికి తగ్గట్టుగా పనిచేయడం లేదని, అయినా అది కొనసాగాల్సిందేనని వ్యాఖ్యానించారు. ట్రంప్ పాలనలో 365 రోజులు 365 విజయాలు సాధించామని శ్వేతసౌధం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.



## సస్పెండైన అదనపు కలెక్టర్ ఇంట్లో సోదాలు..
## కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు గుర్తింపు

### గత నెలలో రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకీ చిక్కిన వెంకట్ రెడ్డి

### ఖరీదైన విల్లా, లక్షల విలువ చేసే ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూమి గుర్తింపు

### రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తింపు

పాఠశాల అనుమతికి సంబంధించి గత ఏడాది డిసెంబర్‌లో రూ.60 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడి, సస్పెన్షన్‌కు గురైన హన్మకొండ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట్ రెడ్డి నివాసంలో ఏసీబీ అధికారులు ఈరోజు సోదాలు నిర్వహించారు. ఆయన ఇల్లుతో సహా మొత్తం ఏడు చోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు భారీగా ఆస్తులను గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.7.69 కోట్లు ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. సోదాల్లో సుమారు 4.65 కోట్లు విలువైన విల్లాతో పాటు ఒక ఫ్లాట్‌ను గుర్తించారు. అలాగే, రూ.60 లక్షల విలువ చేసే ఒక దుకాణం, రూ.65 లక్షల విలువైన ఎనిమిది ఓపెన్ ప్లాట్లు, 14.5 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే కాకుండా, రూ.30 లక్షల నగదు, రూ.44.03 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, 297 గ్రాముల బంగారు ఆభరణాలను కూడా గుర్తించారు.

# మున్సిపల్ ఎన్నికల ముందు కీలక బదిలీలు

### తెలంగాణవ్యాప్తంగా 40 మంది కమిషనర్ల మార్పు

### జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కొత్త బాధ్యతలు

### వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలు

### ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యల హెచ్చరిక




హైదరాబాద్, జనవరి 21: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే రాష్ట్ర ప్రభుత్వం కీలక పరిపాలనా మార్పులు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పెద్దఎత్తున బదిలీలు జరిగాయి. జీహెచ్ఎంసీలో పలువురు కమిషనర్లు, మేనేజర్లకు కొత్త బాధ్యతలను అప్పగించింది. రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ, ఆదిలాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి, భైంసా తదితర పట్టణాల్లో కమిషనర్ల మార్పులు చోటుచేసుకున్నాయి. మున్సిపల్ పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త పోస్టింగ్‌లకు రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. విధుల్లో చేరడంలో ఆలస్యం చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రమోషన్లతో పాటు పరిపాలనా అవసరాల మేరకు ఈ మార్పులు జరిగాయని అధికారులు వెల్లడించారు. ఎన్నికల ముందు మున్సిపల్ వ్యవస్థలో కీలక స్థానాల్లో కొత్త అధికారులను నియమించడం ద్వారా పరిపాలనపై పట్టు సాధించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

**ముఖ్యమైన బదిలీలు ఇలా**

రాజేష్ కుమార్ ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీకి
టి.ఎస్.వి.ఎన్. త్రిలేశ్వరరావు CÊDMA హెడ్ ఆఫీస్
బి. సత్యనారాయణ రెడ్డి ప్రమోషన్‌తో జీహెచ్ఎంసీకి
ఆర్. వెంకట గోపాల్ గజ్వేల్ మున్సిపల్ కమిషనర్
ఉమా మహేశ్వర రావు ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్
పి. రామాంజుల రెడ్డి మహబూబ్‌నగర్ కార్పొరేషన్
బి. తిరుపతి కాగజ్‌నగర్ కమిషనర్ (ప్రమోషన్)
చ. నాగరాజు నేరెడ్‌చర్ల మున్సిపల్ కమిషనర్
వై. సుదర్శన్ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్
సి.వి.ఎన్. రాజు రామగుండం కార్పొరేషన్ సెక్రటరీ
కె. సమ్మయ్య సచివాలయానికి రిపాట్రియేషన్



# 4వ వార్డ్‌లో అభివృద్ధికి కృషి చేస్తున్న సురపల్లి వెంకటేష్

## స్థానిక ఎమ్మెల్యే, సర్పంచి సహకారంతో వార్డు అభివృద్ధిలో ముందడుగు!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి సహకారంతో 4.వ వార్డులో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క స్తంభానికి దగ్గరుండి వార్డు నెంబర్ సురపల్లి వెంకటేశం పర్యవేక్షిస్తూ ఏర్పాటు చేయిస్తున్నారు.లైట్ల ఏర్పాటు చేసినందుకు నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, కి సూరపల్లి వెంకటేశం కి గ్రామ ప్రజలు, కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు





# వి.టి నగర్ పాఠశాల విద్యార్థులకు పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌ల పంపిణీ

## :::: ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి

మాల్ వార్త మిర్రర్ ప్రతినిధి : మాల్ వీ,టి నగర జెడ్ పి హెచ్ఎస్ హైస్కూల్ లో పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చింతపల్లి తహసీల్దార్ విజయ లక్ష్మీ, గోడుకొండ్ల గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతోనే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం విద్య బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాలు వంటి గుణాలను పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డికి చింతపల్లి తహసిల్దార్ విజయలక్ష్మి గారికి పాఠశాల మౌలిక వసతులు కల్పించాలని అధికారికంగా జరిగే కార్యక్రమాలు అమలు చేయాలని పూర్వ విద్యార్థులు వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, మరియు గ్రామ యువకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

# ముగ్గురి సజీవ దహనం

వివరాల్లోకి వెళితే.. నెల్లూరు నుంచి 36 మంది ప్రయాణికులతో హైదరాబాద్ వెళుతున్న ఏఆర్‌బీసీవీఆర్ ట్రావెల్స్ బస్సు, శిరివెళ్లమెట్ట వద్దకు రాగానే దాని టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీంతో అదుపుతప్పిన బస్సు డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే బస్సులో మంటలు చెలరేగాయి. అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ డీసీఎం డ్రైవర్ దైవదూతలా స్పందించాడు. తన వాహనాన్ని ఆపి, బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు దూకాలని అప్రమత్తం చేశాడు. దీంతో ప్రయాణికులంతా కిటికీల నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ఈ క్రమంలో పది మందికి పైగా ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద తీవ్రతకు బస్సు, లారీ పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికుల లగేజీ మొత్తం కాలి బూడిదైంది. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, క్లీనర్‌ల మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, డీసీఎం డ్రైవర్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పిందని, లేదంటే మృతుల సంఖ్య భారీగా ఉండేదని అధికారులు, ప్రయాణికులు చెబుతున్నారు.



## రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో పాఠశాల కు బ్యాండ్ పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అయోధ్య గ్రామ ప్రభుత్వ పాఠశాలలో రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాండ్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు శైలజ పాల్గొని యూత్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రైడర్స్ యూత్ సభ్యులు తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు యూత్ సభ్యులను ప్రశంసించారు.



## ఇటిక్యాల లో నాయకులకు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 21

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, వార్డు సభ్యులు నిగ భూమేష్, ఉట్నూరి నరేష్ లతో బాటు గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సామల లావణ్య వేణు, గ్రామ కార్యదర్శి రాజేష్ కుమార్, రిపోర్టర్ అనుపురం లింబాద్రిగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కన్వీనర్ చందా రాధ లకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి, స్టాఫ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ప్రమీల, కవిత, ఆడెపు లక్ష్మణ్, అంగన్వాడి టీచర్ అంతడుపుల రమ్య, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి చిక్కిన ఉన్నత అధికారి బంధువుల ఇండ్లపై ఏసీబీ అధికారుల సోదాలు



మిర్యాలగూడ, జనవరి 21:- (వార్త మిర్రర్) హన్మకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్, జిల్లా విద్యా శాఖాధికారీ వెంకట్ రెడ్డి గత డిసెంబర్ 4న ప్రైవేట్ పాఠశాలఅనుమతి, రెన్యువల్ కోసం 60వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అనంతరం విచారణలో భాగంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆయన బంధువుల ఆస్తులను సోదా చేయడంలో భాగంగా మిర్యాలగూడ పట్టణం చైతన్య నగర్ లోని ఆయన సమీప బంధువు ఎం. మధుసూదన్ రెడ్డి నివాసం ఉంటున్న వెంకట సాయి రాం రెసిడెన్సీ అపార్ట్మెంట్ లో ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం దొండవారిగూడెం ఆదర్శనగర్ లోని ఆయన మామ ఇంట్లో సోదాలు చేసేందుకు ఎసీబీ అధికారులు వెళ్లగా తాళం వేసి ఉండగా తాళపు చెవుల కోసం వేచి ఉండి తాళ్లపు చెవులు తెప్పించి సోదాలు చేశారు. భూముల డాకుమెంట్స్ పరిశీలించారు.



## మిర్యాలగూడ నూతన తహసిల్దారుగా పి శ్రీనివాస్

మిర్యాలగూడ జనవరి 21:- (వార్త మిర్రర్)

మిర్యాలగూడ మండల తహసీల్దార్ గా పి. శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. మూడు నెలల క్రితం ఎస్.సురేష్ కుమార్ హైదరాబాద్ కు బదిలీ కాగా అప్పట్నుండి మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గుర్రంపోడు మండలంలో పని చేస్తున్న శ్రీనివాస్ ను బదిలీ చేయగా విధుల్లో చేరారు. ఆయనకు డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర? టి.రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కల్పన, జూనియర్ అసిస్టెంట్ మృదుల, డిఇఒ సత్యాచారి, జీపిఓలు శాలువాలతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది సమావేశంలో కార్యాలయంకు వచ్చే ప్రజానీకంతో మర్యాదగా ఉండాలని సత్వరం పనులు చేయాలని కోరారు. ప్రత్యేక విస్తృత ఓటర్ జాబితా సవరణ, మాపింగ్, భూ భారతి ప్రథమ ప్రాధాన్యతతో పనులు సజావుగా చేయాలని ఆయన కొరారు. ప్రజల సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పనులు పెండింగ్ లేకుండా చేస్తామని ఆయన అన్నారు.



## ఎం ఎస్ పి క్యాంప్ ఆస్తులను కాపాడాలంటూ ఉద్యోగుల నిరసన

మిర్యాలగూడ జనవరి 21:- (వార్త మిర్రర్) ఎన?స్పీ క్యాంపు ఆస్తులు కాపాడాలని, కూలి పోతున్న ఆఫీసులకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, శాఖేతరులకు భవనాలు ఇవ్వకుండా చూడాలంటూ అధికారులు, సిబ్బంది బుధవారం నిరసన ప్రదర్శన చేశారు. మిర్యాలగూడ ఎన?స్పి క్యాంపు కాలనీలో క్వార్టర్ కోసం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ, ఎన?స్పీ సబ్ డివిజన్ మధ్య వివాదం చోటు చేసుకున్న అనంతరం ఎన?స్పీ అధికారులు, సిబ్బంది బుధవారం నల్లబ్యాడ్జిలు ధరించి ఎన?స్పీ అతిథి గృహం నుండి ఎఇ-1క్వార్టర్ వరకు ప్రదర్శనగా క్వార్టర్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎన?స్పీ సబ్ డివిజన్ కార్యాలయ భవనం శిథిలావాస్థకు చేరుకోవడంతో క్యాంపులోని ఎఇ టైపు క్వార్టర్ కొన్నాళ్ళుగా ఖాళీ ఉండటంతో అందులోకి ఎన?స్పీ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఖాళీగా ఉన్న ఎఇ టైపు క్వార్టర్ ను శుభ్రం చేసి అందులోకి కార్యాలయాన్ని మార్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నాయని సబ్ రిజిస్ట్రార్ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్ వచ్చి ఎన?స్పి సబ్ డివిజన్ దస్త్రాలు, బీరువాలు బయట పెట్టారు. దీంతో సబ్ రిజిస్ట్రేషన్ సిబ్బంది తీరును ఎన?స్పీ సిబ్బంది ఖండించారు.

# హైకోర్టు కాలనీలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయ నూతన ప్రవేశ ముఖద్వారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

### నక్క రఘునందన్ యాదవ్ జ్ఞాపకార్థం ముఖద్వారం ఏర్పాటు

ఎల్బీనగర్ 21 జనవరిహయత్ నగర్ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవాలయం హైకోర్టు కాలనీ నూతన ప్రవేశ ముఖ ద్వారం నక్క రఘునందన్ యాదవ్ గారి జ్ఞాపకార్థం వారి సతీమణి నక్క పుణ్యవతి సహకారంతో నిర్మించిన ముఖ ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి ఆర్చి నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించిన నక్క కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో చిన్నపాటి వర్షానికి ఇట్టి కాలనీ జలమయం అయ్యేదని, దానికి ప్రత్యామ్నాయంగా బాక్స్ డ్రైన్స్ నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. కాలనీల అన్ని రోడ్ల నందు డ్రైన్స్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి మంచి నీరు అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే పనులు ప్రారంభం కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు అంజలి, తూర్పు కాలనీల అధ్యక్షులు దీపావళి శ్రావణ్ కుమార్, భాస్కర్ సాగర్, మల్లేశ్ ముదిరాజ్, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, గుజ్జ జగన్ మోహన్, దీపావళి శ్రీకాంత్,



ప్రదీప్,కాలనీఅధ్యక్షులు శ్రీనివాస్, ఉపాదక్షులు మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శి మురళి కృష్ణరాజు, నక్క వెంకట్ స్వామి, నక్క వంశీకృష్ణ యాదవ్, నక్క ప్రసాద్ బాబు యాదవ్,నక్క ప్రవీణ్ కుమార్ యాదవ్, నక్క శ్రావణ్ కుమార్ యాదవ్, దేవాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం....






మాచాపూర్ వార్త మిర్రర్ : వాహనాలను అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయని మాదాపూర్ ఎసిపి శ్రీధర్ అన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగనున్న రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మాదాపూర్ ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అనే థీమ్తో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీపై మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒకరు పాటించాలని అన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా, అజాగ్రత్తతో నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. నగరంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికి వాహనదారులు నిబంధనలను పాటించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనాలు నడిపే సమయంలో వాహనదారులు చేసే తప్పుల వల్ల ఇతరుల కుటుంబాలు రోడ్డు పాలవుతున్నట్లు తెలిపారు. రాంగ్ రూటు వాహనాలను నడపడం మంచిది కాదని, డ్రైవింగ్ చేస్తు మొబైల్ ఫోన్లో మాట్లాడవద్దన్నారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను పాటించి బాధ్యతయుతంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఒకరు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు వేగ పరిమితులను పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడమనేది కేవలం చట్టం కొరకు మాత్రమే కాదని, మన ప్రాణాల రక్షణ కొరకు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణమోహన్ , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ విజయ్ నాయక్, ట్రాఫిక్ ఎస్సై రాములు, ఎస్సై వినయ్ రావు, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.3 కోట్ల ఫండ్?ను వెంటనే విడుదల చేయాలి : ఎమ్మెల్యే పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ అభివృద్ధికి మంజూరైన రూ.3 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి, భవన మరమ్మత్తులు మరియు పై అంతస్తు నిర్మాణానికి వినియోగించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బీజేఆర్ భవన్?లో రూ.7 లక్షలతో చేపడుతున్న సీటింగ్ రిపేర్ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవనంలో అనేక మరమ్మత్తులు అవసరమై ఉన్నాయని, రూ.3 కోట్ల నిధులు విడుదలైతే సమగ్ర అభివృద్ధి చేపట్టేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మొదటి అంతస్తులో కిచెన్ రూమ్ ఏర్పాటు చేస్తే పేద ప్రజలు, వివిధ వర్గాలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే ఎల్బీనగర్, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా జరుగుతున్న పనుల వివరాలను బీజేఆర్ భవన్ అధికారులు సబితా ఇంద్రారెడ్డి కి వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్?ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు



పెంద్యాల నగేష్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీనివాస్, లోకాసాని కొండల్ రెడ్డి, ఎం.ఏ. సాజిద్, రామ్ నర్సింహ గౌడ్, మహేందర్ రెడ్డి, రమేష్ కురుమ, మురళీధర్ రెడ్డి తదితర బీఆర్?ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల దృష్టి మెరుగుపడితేనే రోడ్డు భద్రత

### వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో నెల రోజుల అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 21 :డ్రైవర్లలో మెరుగైన కంటి దృష్టి ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించాలనే లక్ష్యంతో దేశంలో ప్రముఖ కంటి సంరక్షణ సంస్థ వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన కంటి దృష్టి అత్యంత కీలకమని, దృష్టి లోపాల వల్ల రోడ్డు ప్రమాదాల ముప్పు గణనీయంగా పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం జనవరి 11 నుంచి ఫిబ్రవరి 11 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా భారీ వాహన డ్రైవర్లు, బస్సు, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు, కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించనున్నారు. ముందస్తుగా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వైద్యులు స్పష్టం చేశారు.వాసన్ ఐ కేర్ వైద్య బృందం మాట్లాడుతూ, డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం వల్ల తమ భద్రతతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలరని తెలిపారు. అలాగే డ్రైవింగ్ సమయంలో మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరమని, రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ రవి కుమార్, డాక్టర్ మయూరి బత్తుల, డాక్టర్ ఎస్.వి. ఫాతిమ షాజియా, డాక్టర్ నిఖిల పాల్గొని డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా




ట్రాఫిక్ పోలీస్ అధికారి యాదయ్య డ్రైవర్ల కోసం రూపొందించిన 'డ్రైవర్ దృష్టి ప్రివిలేజ్ కార్డులను' అధికారికంగా ప్రారంభించారు.డ్రైవర్లలో కంటి దృష్టి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని వాసన్ ఐ కేర్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.



## ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు తెలిపిన రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 21 :

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్?లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా న్యాయవాదులను ప్రత్యేకంగా కలుసుకుని, ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు తమ సంపూర్ణ మద్దతును తెలపడం జరిగింది.

## అధికారుల సహకారంతో మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు చేయించిన గణేష్ ముదిరాజ్



మియాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ పాత ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో పలు సమస్యలను పరిష్కరింప చేస్తున్న బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అధికారుల సహకారంతో హెచ్ ఎం టి నుండి జెపి నగర్ వెళ్ళే దారిలో మ్యాన్ హోల్స్ మూతలు పగిలి పోవడంతో వాహనాల రాకపోకలకు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి, మ్యాన్ హోల్స్ మూతలు ఏర్పాటు చేయిస్తున్నాడు.ప్రజలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతోనే ఈ పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపాడు. అధికారులు సహకారంతో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయొచ్చని ఆయన పేర్కొన్నాడు. ఇప్పటి వరకూ అధికారులు బాగా సహకరిస్తున్నారని, కొన్ని సందర్భాల్లో పనులు ఆలస్యం అయినప్పటికీ తమ పార్టీ నాయకుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నామని, ఇదే స్ఫూర్తి తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నాడు.ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంటల జంగయ్య యాదవ్ నియామకం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 21 :
తెలంగాణ రాష్ట్రంలో యాదవుల ఐక్యత, అభివృద్ధి, జాతి హక్కుల సాధన లక్ష్యంగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి నిరంతరం కృషి చేస్తోందని సంఘం జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ తెలిపారు.బుధవారం నగరంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు దేవేందర్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ తో పాటు యాదవ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో యాదవుల సంక్షేమం కోసం చురుకుగా పనిచేస్తున్న వంటల జంగయ్య యాదవ్?ను తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తూ, జాతి హక్కుల సాధన కోసం జంగయ్య యాదవ్ మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నియామకం అనంతరం వంటల జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షుడు రాములు యాదవ్?కు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ జాతి సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాదవులకు ఎలాంటి సమస్యలు ఎదురైతే సంఘం తరఫున అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అలాగే తెలంగాణ వ్యాప్తంగా యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, యాదవ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు, ఉపాధి కల్పనలోనూ సహకారం అందించే దిశగా పనిచేస్తానని జంగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుందేళ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకట నర్సయ్య యాదవ్, సింహా యాదవ్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బద్దుల రమేశ్ యాదవ్, జాతీయ కార్యదర్శి కడారి రాములు యాదవ్, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అవిశెట్టి లక్ష్మి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి జక్కుల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ 1967 హెచ?స్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపురూప సమ్మేళనం

దేవరకొండ జనవరి 21 వార్త మిర్రర్ ::చిన్ననాటి స్నేహితులంతా 60 ఏళ్ల తర్వాత తాను చదివిన పాఠశాలలో ఆనాటి విద్యార్థులుగా గడిపిన క్షణాలను తరగతి గదులను పాఠశాలలోని ఉపాధ్యాయులునేర్పిన చదువులను విద్యార్థులుగా చేసిన అల్లరులను జ్ఞాపకంగా నెంబరు వేసుకున్నారు. దేవరకొండ హై స్కూల్ లో 1967 హెచ?స్సీ విద్యను అభ్యసించిన బ్యాచ్ విద్యార్థులు బుధవారం పాఠశాలను సందర్శించి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమ అందరిని ఒక్కతాటి మీదికి తీసుకువచ్చిన కేశవరెడ్డి నరసింహారెడ్డి లను అభినందిస్తూ తమకు పాఠశాల ఎన్నో ఇచ్చిందని 75 ఏళ్ల వయసులో తామంతా తిరిగి తాము విద్యను అభ్యసించిన పాఠశాలకు రావడం చిన్ననాటి స్నేహితులతో ఆనాటి అల్లరులు చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ మధురంగా గడిపారు .ఈ కార్యక్రమంలో సముద్రాల ధనంజయ కేశవరెడ్డి నరసింహారెడ్డి వనం చంద్రమౌళి రావిరాల వీరయ్య బండారు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో త్రినిటీ విద్యార్థులకు అవగాహన సదస్సు

వార్త మిర్రర్స్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 21
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో త్రినిటీ విద్యాసంస్థలు 7వ తరగతి నుండి పదవ తరగతి బాల బాలికలకు జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ని పిలిపించి విద్యార్థినీ విద్యార్థులకు 18 సంవత్సరాల తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొంది మాత్రమే వాహనం నడపాలని అప్పటివరకు ఎలాంటి వాహనం నడప రాదని నడిపిన యెడల వాహన యజమానికి తల్లిదండ్రులకు జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని అన్నారు. మన తల్లిదండ్రులపై ప్రేమతో అయినా వాహనం నడపరాదని సెక్షన్లతో సహా వివరించారు. సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 30 సంవత్సరాల లోపు వారితోనే జరుగుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులు అందరూ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ఓవర్ టేక్ జాగ్రత్తగా చేయాలని రోడ్డు యొక్క సూచిక లో చూపించిన స్పీడు నియంత్రణలో ఉండాలని ఫ్యామిలీతో కలిసి వేడుకలకు వెళ్ళినప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య మాట్లాడుతూ మనమందరం కలిసి వాహన ప్రమాదరహిత మండలంగా తీర్చి దిద్దుదామని దానికికావలసిన కార్యాచరణ త్రినిటీ విద్యార్థులే పోలీస్, మోటార్ వెహికల్ సిబ్బంది వారితో కలిసి ప్రారంభించాలని కోరారు..ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,సమన్వయకర్తలు మాలిక్ ,శివరాణి, శ్రీవాణి, శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# వాసవి మాత కు ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 21 :వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా లాలాపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లాలాపేట్ లోని శాంతినగర్ రామాలయంలో వాసవిమాత కు అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, వాసవి చరిత్రను పఠించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం శాశ్వత గౌరవ అధ్యక్షుడు నేతి రాములు గుప్తా, అధ్యక్షుడు మడిపడిగ శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేష్ గుప్తా, కోశాధికారి చిదిరే వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీలా రమేష్, మహిళా విభాగం గౌరవ అధ్యక్షురాలు ఇంగు వీణ, అధ్యక్షురాలు ఉప్పల లక్ష్మి, ఉపాధ్యాక్షురాలు మడిపడిగా అన్నపూర్ణ, ప్రధాన కార్యదర్శి ఇర్కుల వరలక్ష్మి, కోశాధికారి కోటపల్లి రమ తో పాటు కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంకల్ప్ మేళా విజయవంతం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 21 : బ్లూ ఫౌండేషన్, ఎనేబుల్ ఇండియా, క్యాడర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'సంకల్ప మేళా' విజయవంతంగా జరిగింది.సికింద్రాబాద్ లాలాపేట లోని ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానంలో బుధవారం జరిగిన మేళాను జిహెచ?ంసి డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దివ్యాంగులకు సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడానికి కృషి చేసిన నిర్వాహకులను ఆమె అభినందించారు. వైకల్యం దేనికి అడ్డుకాదని, దివ్యాంగుల్లో ఉన్న ప్రతిభను గుర్తించాలని, వారిని అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఆమె అన్నారు. ఈ మేళాలో జరిగిన సభలో ఎనేబుల్ ఇండియా సిఓఓ మోజెస్ చౌదరి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) డైరెక్టర్ కృష్ణమూర్తి, కేడర్ సంస్థ డైరెక్టర్ హరిబాబు, ఎనేబుల్ ఇండియా రాష్ట్ర మేనేజర్ మల్లికార్జున్, బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ వి.క్రాంతి కిషోర్, హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మన్ ఉమర్ ఖాన్ లు మాట్లాడారు. ఎనేబుల్ ఇండియా సీవోవో మోజెస్ మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి నిర్వహించిన సంకల్ప్ మేళా విజయవంతం కావడం హర్షణీయమని అన్నారు.మత్తు పదార్థాలను వాడడం, విక్రయించడం నేరమని, డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు సహకరించాలని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డిఎస్పి కే.సైదులు, ఇన్స్పెక్టర్ కే.శ్రీనివాసరావులు విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు అందిస్తున్న విద్య, ఉపాధి, వృత్తి నైపుణ్య శిక్షణ, వైద్యం తదితర సేవలను వివరించే ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ కండరాల క్షీణత (మాస్కులర్ డిస్ట్రోఫీ) బాధితుల సంఘం, వీల్ చైర్ క్రికెట్



క్రీడాకారుల సంఘం, రాష్ట్ర మరుగుజ్జుల సంఘం సభ్యులు పాల్గొన్నారు. సాంస్కృతిక కళాకారులు, క్రీడాకారులు, వివిధ రంగాల్లో విజయం సాధించిన దివ్యాంగులను ఈ సభలో సన్మానించారు. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల నుండి సుమారు రెండు వేల మంది ప్రజలు మేళాకు హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు.

# రహదారి భద్రత.. అందరి బాధ్యత : ట్రాఫీక్ డీసీసీ సాయిమనోహార్...

మాదాపూర్ వార్త మిర్రర్ : వాహన చోధకులు రహదారి నియమ నిబంధనాలు పాటిస్తూ నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని మాదాపూర్ ట్రాఫీక్ డీసీపీ × సాయిమనోహార్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని అరైవ్ అలైవ్?లో భాగంగా అవుట్?రీచ్ కార్యక్రమాన్ని బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్?టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మ్?ట్, సీట్?బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని..వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుంబాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ




లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్?రావు, ఏసీపీ చంద్రశేఖర్?రెడ్డితో పాటు వివిధ పోలీస్ ట్రాఫీక్ స్టేషన్?లకు చెందిన ఇన్ స్పెక్టర్లు శ్రీధర్ కుమార్, ఆంజనేయులు, సురేష్, పవన్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో త్రినిటీ విద్యార్థులకు అవగాహన సదస్సు




వార్త మిర్రర్స్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 21
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో త్రినిటీ విద్యాసంస్థలు 7వ తరగతి నుండి పదవ తరగతి బాల బాలికలకు జయశ్రీ ఫంక్షన్ హాల్ లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, ప్రణీత్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ని పిలిపించి విద్యార్థినీ విద్యార్థులకు 18 సంవత్సరాల తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొంది మాత్రమే వాహనం నడపాలని అప్పటివరకు ఎలాంటి వాహనం నడప రాదని నడిపిన యెడల వాహన యజమానికి తల్లిదండ్రులకు జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని అన్నారు. మన తల్లిదండ్రులపై ప్రేమతో అయినా వాహనం నడపరాదని సెక్షన్లతో సహా వివరించారు. సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 30 సంవత్సరాల లోపు వారితోనే జరుగుతున్నాయని విద్యార్థినీ విద్యార్థులు అందరూ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ఓవర్ టేక్ జాగ్రత్తగా చేయాలని రోడ్డు యొక్క సూచిక లో చూపించిన స్పీడు నియంత్రణలో ఉండాలని ఫ్యామిలీతో కలిసి వేడుకలకు



వెళ్ళినప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య మాట్లాడుతూ మనమందరం కలిసి వాహన ప్రమాదరహిత మండలంగా తీర్చి దిద్దుదామని దానికికావలసిన కార్యాచరణ త్రినిటీ విద్యార్థులే పోలీస్, మోటార్ వెహికల్ సిబ్బంది వారితో కలిసి ప్రారంభించాలని కోరారు..ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,సమన్వయకర్తలు మాలిక్ ,శివరాణి, శ్రీవాణి, శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వేదాంతు విద్యా సంస్థలను తక్షణమే మూసివేయాలి....

## విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణ డిమాండ్....

మాదాపూర వార్త మిర్రర్ : ఒకే భవనంలో అమ్మాయిలను అబ్బాయిలను ఉంచి హస్టల్, కళాశాల నడుపుతున్న వేదాంతు విద్యా సంస్థలను తక్షణమే మూసివేయాలని విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణస్టూడెంట్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఒకే హాస్టల్లో అమ్మాయిలను, అబ్బాయిలను ఉంచి కళాశాలను నడపడంతో బుధవారం విద్యార్థి ఐక్య వేదిక తెలంగాణ స్టూడెంట్ యూనియన్ నాయకులు వేదాంతు కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కో లివింగ్ తరహ కళాశాలలు నడిపిస్తున్నారని అన్నారు. ఒకే బిల్డింగ్లోని వేరే వేరే ఫ్లోర్లో అమ్మాయిలు, అబ్బాయిలను ఉంచి మరో ఫ్లోర్లో తరగతులను నడిపించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది వరకు వేదాంతు కళాశాలకు వచ్చి ఒకే బిల్డింగ్లో అమ్మాయిలను, అబ్బాయిలను ఉంచడం మంచిది కాదని ఫిర్యాదు చేసినప్పటికి వాటిని పట్టించుకోకుండా కళాశాలను నడిపిస్తున్నారన్నారు. ఫిర్యాదు చేసి మూడు నెలలు గడుస్తున్న యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. తెలిసి తెలియని టీనేజ్




వయసులో విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థి నాయకులు యాజమాన్యాన్ని నిలదీశారు. ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకొని వెంటనే మూసివేసేలా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ఉన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై ఏబీఎన్ తప్పుడు ప్రచారం: గిరిజన--దళిత సంఘాల తీవ్ర ఖండన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 21 :
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రిక, ఏబీఎన్ టీవీ ఛానల్ అధినేత రాధాకృష్ణ చేసిన ఆరోపణలను గిరిజన--దళిత సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్?కు సంబంధించిన నైని బొగ్గు బ్లాక్ టెండర్ల అంశంలో డిప్యూటీ సీఎంపై ఆధార రహితంగా, వక్రీకరించిన సమాచారం ప్రచారం చేయడం పరువు నష్టం కలిగించడమేనని వారు ఆరోపించారు.ఈ మేరకు ప్రెస్?క్లబ్?లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ, జాతీయ ఉపాధ్యక్షులు గొల్ల రమేష్, సీనియర్ దళిత నేతలు సాకే గంపన్న, జేబీ రాజు, బాలకృష్ణ, డాక్టర్ ఆరేపల్లి రాజేంద్ర, భుఖ్య కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దళిత ప్రజాప్రతినిధులపై ఏబీఎన్ అధినేతకు మొదటి నుంచే అక్కసు ఉందని, అదే క్రమంలో డిప్యూటీ సీఎం బట్టిపై అర్థరహిత ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రతి పనికి టెండర్ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, ఎల్-వన్ వచ్చిన సంస్థకే టెండర్ మంజూరు అవుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో డిప్యూటీ సీఎం గానీ, ఇతర మంత్రులకు గానీ ఎలాంటి ప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. 137 ఏళ్ల




చరిత్ర గల సింగరేణి సంస్థలో యాజమాన్యమే పూర్తి బాధ్యత తీసుకొని ఎలాంటి లోపాలు లేకుండా టెండర్లు నిర్వహిస్తోందన్నారు. ఒడిశా నైని బొగ్గు బ్లాక్ విషయంలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి అవసరమైన అనుమతులు తెచ్చిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకే చెందుతుందని వారు గుర్తుచేశారు. ఆధారాలు ఉంటే కోర్టుకు వెళ్లవచ్చని, లేకపోతే తప్పుడు ప్రచారం ఆపాలని ఏబీఎన్?కు హితవు పలికారు. దళిత ఉప ముఖ్యమంత్రిపై ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ ప్రచారాన్ని సహించబోమని స్పష్టం చేసిన సంఘాల నేతలు, ఏబీఎన్ అధినేత రాధాకృష్ణపై ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంఘాలు జేఏసీగా ఏర్పడి న్యాయం జరిగే వరకు పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.